క్లుప్తంగా

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



సిరిసిల్లటౌన్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కళాకారులు పేర్కొన్నారు. సిరిసిల్లలోని 17వ వార్డులో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడ్మల శ్రీధర్‌రెడ్డి కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. వానాకాలంలో ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆటపాటలతో వివరించారు. వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ, మాజీ కౌన్సిలర్ పూర్ణచందర్, కళాకారులు రామచంద్రం, శ్రీనివాస్, పర్శ రాములు, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల ఎడ్యుకేషన్: బెస్ట్ అవైలేబుల్ పాఠశాలలో (రెసిడెన్షియల్) 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 19 వరకు 2024 -25 విద్యా సంవత్సరానికి 49 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక లా టరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ..

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు శంకర్, విజయలక్ష్మి తెలిపారు. అగ్రహారంలో ఇంగ్లిష్ 1, తెలుగు 1, హిస్టరీ 1, కంప్యూటర్ సైన్స్ 1, ఫుడ్‌సైన్స్ 1, గంభీరావుపేటలో ఇంగ్లిష్ 1, తెలుగు 1, కంప్యూటర్ సైన్స్ 1, కామర్స్ 2, లకు పీజీ సబ్జెక్టులలో 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. రెండు కళాశాలలకు సంబంధించిన ఎంపిక ప్రక్రియ ఈనెల 5న అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

గంగమ్మ తల్లికి పూజలు



ఎగువమానేరు జలాశయం వద్ద పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట: మండలంలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించారు. మానేరు తీరాన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మండలశాఖ అధ్యక్షుడు హమీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బ ండారు బాల్‌రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు. ముస్తాబాద్ మండలానికి చెందిన నాయకులు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ చక్రధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, యాదగిరిగౌడ్, అంజన్‌రావు, కిషన్‌రావు, వేణు, దేవయ్య, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు.

చందుర్తి సొసైటీ సీఈవోకు ముందస్తు బెయిల్ !

చందుర్తి: చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో గంగారెడ్డికి సోమవారం ముందస్తు బెయిల్ మంజూరైనట్లు సమాచారం . 20 రోజుల క్రితం ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని రైతుల పేరిట, వారికే తెలియకుండా పంట రుణం తీసుకుని అక్రమాలకు పాల్పడ్డాడని జిల్లా సహకార సంఘం రిజిస్ట్రార్ అధికారి అరుణజ్యోతి ఫిర్యాదుతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి తప్పించుకొని తిరుగుతున్న సీఈవో ముందస్తు బెయిల్ తీసుకున్నట్లు తెలిసింది. సీఈవో కోసం ఐదు రోజులుగా రెండు పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఎట్టకేలకు సీఈవో గంగారెడ్డికి సోమవారం ముందస్తు బెయిల్ మంజూరు కావడంతో మంగళవారం చందుర్తి ఠాణాకు రానున్నట్లు తెలిసింది. ఈ విషయం తెలిసి సొసైటీ అవినీతి, అక్రమాలతో సంబంధాలు ఉన్న వారిలో ఆందోళన మొదలైంది.

తహసీల్దార్ విచారణ

ముస్తాబాద్: మండలంలోని మొర్రాపూర్ తండాలో చెరువు శిఖంలో తవ్విన బావిపై వచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ సురేశ్ సోమవారం విచారణ చేపట్టారు. మాజీ సర్పంచ్ దేవేందర్ చెరువు శిఖంలో బావి తవ్వారని అధికారులకు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ విచారణ చేపట్టారు. బావిని తవ్వి శిఖం భూముల్లోనే మట్టి పోయడంపై విచారణ జరిపినట్లు చెప్పారు. శారు. ఆర్ఐ రఘు తదితరులున్నారు.



వేములవాడరూరల్: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు



సిరిసిల్లలో గాంధీ చౌక్ వద్ద..



కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న చొక్కాల రాము



తంగళ్లపల్లిలో..

వైఎస్సార్‌కు ఘన నివాళి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు. పట్టణాలు, మండలకేంద్రాలు, గ్రామాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలు అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



బోయినపల్లిలో..



ఇల్లంతకుంటలో నాయకుల నివాళి..



కోనరావుపేటలో..



వీర్నపల్లిలో..



వేములవాడ అర్బన్: వేములవాడ నందికమాన్ వద్ద వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు



రుద్రంగిలో ..



చందుర్తిలో నివాళి అర్పిస్తున్న నాయకులు



గంభీరావుపేట: నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్‌లో వైఎస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో..

రూ.95వేల రుణమాఫీకి.. రూ.93వేల వడ్డీ

- ఎల్లారెడ్డిపేట బ్యాంక్ ఎదుట రైతు నిరసన

ఎల్లారెడ్డిపేట: ఇంటి పేరు తప్పు ఉందని, రూ.95వేలు రుణమాఫీ చేయకపోయినా.. బ్యాంక్ అధికారులు రైతుపై ఒత్తిడి చేసి రూ.93వేల వడ్డీని వసూలు చేశారు. అటు రుణమాఫీ కాక, ఇటు వడ్డీ చెల్లించిన రైతు ఆర్థికంగా చితికిపోయాడు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌కు చెందిన బాధిత రైతు సొల్లేటి గాజుల సత్తయ్య తెలిపిన వివరాలు. సొల్లేటి గాజుల సత్తయ్య పేరుతో 3942 4406 0709 ఆధార్ కార్డు ఉంది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ అధికారులు గాగుల సత్తయ్య పేరిట 07701000018721 నంబర్‌తో బ్యాంక్ ఖాతా జారీ చేశారు. దీంతోనే సత్తయ్యకు కష్టాలు మొదలయ్యాయి. అయితే బ్యాంక్ ఖాతాలో పేరు తప్పుగా ఉందని వ్యవసాయాధికారులతోపాటు ఐఓబీ సిబ్బంది గత ప్రభుత్వ హయాంలో రూ.లక్ష రుణమాఫీ కాలేదని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కూడా పట్టాదారు పాస్‌బుక్‌తో పాటు బ్యాంక్ ఖాతాలో పేరు తప్పుగా ఉందని రూ.95వేల అసలు, రూ.93వేల వడ్డీ కలిపి మొత్తం రూ. 1.88లక్షల రుణ మాఫీ కాలేదని సత్తయ్య లబోదిబో మంటున్నాడు. రుణ మాఫీ కోసం చెప్పులరిగేలా బ్యాంక్ చుట్టూ, వ్యవసాయాధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదన్నారు. బ్యాంక్ ఖాతాలో పేరు తప్పుగా ఉందని చెబుతూనే రూ.93 వేల వడ్డీని బలవంతంగా వసూలు చేసుకొని, రుణమాఫీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా తనకు ప్రభుత్వం నుంచి రుణమాఫీ వర్తింపజేయాలని కోరుతున్నాడు.



బ్యాంక్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతు సత్తయ్య

హైడ్రాతో బీఆర్‌ఎస్ నేతల్లో వణుకు

ముస్తాబాద్: హైడ్రాతో బీఆర్‌ఎస్ నాయకుల్లో వణుకు మొదలైందని కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమెని చక్రధర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏ తప్పు చేయని బీఆర్‌ఎస్ నాయకులు హైడ్రాను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీని మాఫీచేసిన ఘనత కాంగ్రెస్‌దేనని, ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్‌ఎస్‌కు లేదన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, మెరుగు యాదగిరిగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్లు అంజన్‌రావు, సురేందర్‌రావు, కాంగ్రెస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, ఆలయ కమిటీ చైర్మన్ ఎల్సాని దేవయ్యయాదవ్, కిషన్‌రావు, దీటి నర్సింలు, మహేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి

రుద్రంగి: భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే లేబర్ కార్డు వ్యవస్థను, ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసే ఆలోచనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని సీపీఐ జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి కదారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో సీపీఐ శాఖ కార్యదర్శులు, ఏఐటీయూసీ అనుబంధ హమాలీ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్మిక హక్కుల సాధనకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ, ఏఐటీయూసీ నా యకులు పోటీచేస్తారన్నారు. కార్మిక సంఘం నాయకులు గణేశ్, మల్లేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వరద.. బురద

- వాన తగ్గినా..తప్పని తిప్పలు
- లోతట్టు ప్రాంతాల్లో వీడని భయం
- జిల్లా వ్యాప్తంగా కూలిన ఇళ్లు
- తెగిన రోడ్లు.. వంతెనలు
- చెరువులకు జలకళ

సిరిసిల్లటౌన్/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/కోనరావుపేట/బోయినపల్లి: వర్షం తగ్గుముఖం పట్టినా సిరిసిల్లలో వరద భయం వీడలేదు. ఆదివారం వచ్చిన వరదతో లోతట్టు ప్రాంతాల్లో రోడ్లు బురదమయంగా మారాయి. శ్రీనగర్‌కాలనీ నుంచి శాంతినగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో వరదనీరు తగ్గుముఖం పట్టలేదు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్‌తోపాటు సిబ్బంది లోతట్టు ప్రాంతాలకు వెళ్లి పరిస్థితులు పరిశీలించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలైన పద్మనగర్, వెంకంపేట, అశోక్‌నగర్, అనంతనగర్, సంజీవయ్యనగర్, శాంతినగర్, శ్రీనగర్‌కాలనీ ప్రాంతల్లో ఆమె పర్యటించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారు. వరద తగ్గి బురద పేరుకుపోయిన రోడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు.

సింగసముద్రంలోకి 20 ఫీట్లు

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ శివారులోని సింగసముద్రంలోకి సోమవారం నాటికి 20 ఫీట్ల వరకు నీరు చేరింది. పూర్తి నీటి సామర్థ్యం 27 ఫీట్లు కాగా, మరో ఏడు ఫీట్లు మేర నీరు చేరితే.. మత్తడి దూకే అవకాశం ఉంది. కనెక్టింగ్ కాలువల చైర్మన్ ఒగ్గు బాల్‌రాజు, సముద్రం మైసమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ నేవూరి శ్రీనివాస్‌రెడ్డి, రైతులు సముద్రం వద్ద పూజలు చేశారు.



సిరిసిల్లలోని సంజీవయ్య నగర్‌లో బురదమయంగా రోడ్డు

కూలిన ఇళ్లు

కోనరావుపేట మండలం మామిడిపల్లిలో కులేరు పోశవ్వ ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న కార్యదర్శి సతీశ్ శిథిలమైన ఇంటిలో ఉంటున్న పోశవ్వను గ్రామంలోని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ముస్తాబాద్ మండలంలో నాలుగు ఇళ్లు దెబ్బతిన్నాయి. చీకోడులో పిట్ల శోభ ఇల్లు, తెర్లుమద్దిలో బాదవేని బాలయ్య, పోతుగల్‌లో షేక్ షూనూర్, మరిపల్లి నర్సింలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలంలో 15 ఇళ్లు కూలిపాయాయి. మండల కేంద్రంలోని బక్కి రామయ్య, జల్లి రాజవ్వ, సనుగుల లక్ష్మి, పెద్దమ్మల లక్ష్మి, కొత్త బాలవ్వ ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఆయా ఇళ్లను తహసీల్దార్ రామచంద్రం పరిశీలించారు. బోయినపల్లి మండలం మాన్వాడలో శిథిలమైన ఇళ్లలో నివసిస్తున్న లక్ష్మి, సూరమ్మల కుటుంబాలను తహసీల్దార్ పుష్పలత ఆధ్వర్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బూర్గుపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న శ్రీపతి రామక్క ఇల్లును పరిశీలించారు.ఆర్‌ఐలు బాలయ్య, ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు రవి, రాజశ్రీ ఉన్నారు.

నిమ్మపల్లిలో తెగిన రోడ్డు

కోనరావుపేట మండలం నిమ్మపల్లి వద్ద రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నిమ్మపల్లి నుంచి మరిమడ్ల, నిజామాబాద్ జిల్లాకు వెళ్లే దారిలో మూలవాగు వద్ద వంతెన సమీపంలో రోడ్డు కోతకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వంతెన వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, వాహనాలను దారి మళ్లిస్తున్నారు.



కోనరావుపేట: నిమ్మపల్లి వంతెన వద్ద తెగిన రోడ్డు



బోయినపల్లి: బూర్గుపల్లిలో దెబ్బతిన్న రామక్క ఇల్లు చూస్తున్న తహసీల్దార్



ముస్తాబాద్: చీకోడులో కూలిన శోభ ఇల్లు

ఎస్పీ కార్యాలయానికి కానిస్టేబుల్ అటాచ్

చందుర్తి: చందుర్తి ఠాణాలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ భాస్కర్‌ను జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. ఠాణాలో పనిచేస్తున్న ఎస్సై శ్రీకాంత్‌ను అటాచ్ చేసిన 48 గంటలు గడవకముందే కానిస్టేబుల్ భాస్కర్‌ను అటాచ్ చేయడంతో ఠాణాలో ఏమి జరుగుతోందన్న చర్చ సాగుతోంది. వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ చందుర్తి పోలీసు స్టేషన్‌కు వచ్చిన కానిస్టేబుల్ భాస్కర్ తక్కువ కాలంలోనే ఎస్పీ కార్యాలయానికి అటాచ్‌కు ఆరోపణలు కారణమేనని సిబ్బంది చర్చించుకుంటున్నారు.

ఆటోను ఢీ కొట్టిన కారు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రోడ్డుపై సోమవారం ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. నారాయణపూర్‌కు చెందిన వికలాంగుడైన ఆటోడ్రైవర్ ఆకారం నర్సయ్య రోజులాగే బస్టాండ్‌కు వెళ్తుండగా రాచర్లగొల్లపల్లి నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొంది. నర్సయ్య తలకుగాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ప్రాజెక్టు సందర్శనకు అనుమతి లేదు

గంభీరావుపేట: నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు ఉధృతంగా ఉప్పొంగుతున్న దృష్ట్యా సందర్శనకు అనుమతి లేదని ఎస్సై రామ్మోహన్ తెలిపారు. చేపల వేటకు వెళ్లడం నిషేధమని, పశువుల, గొర్రెల కాపర్లు ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదన్నారు. ఎగువమానేరు ప్రాజెక్టు వద్ద కోళ్లమద్ది వైపు వెళ్లే రోడ్డును మూసిశారన్నారు. వాగులు, చెరువుల వద్ద సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని ఉండాలని కోరారు.

రాకపోకలు ప్రారంభం

వేములవాడరూరల్: భారీ వర్షాల దృష్ట్యా గ్రామాలకు వెళ్లే ప్రధానరోడ్లు వరద ప్రవాహంతో స్తంభించిపోయి చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సోమవారం తుపాన్ తగ్గుముఖం పట్టి నీటి ప్రవాహం తగ్గడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి. హన్మాజిపేట నుంచి వేములవాడకు వచ్చే ప్రజలు లింగంపల్లి మీదుగా చేరుకున్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో సోమవారం అంతంత మాత్రమే భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	14	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	05	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	02	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	13	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	20	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	30	448
పార్వతీపురం స్పెషల్	12	672
పార్వతీపురం సాధారణ	21	336

– వేములవాడ

రుణమాఫీకి దరఖాస్తులు చేసుకోవాలి

వీర్నపల్లి: మండలంలో రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఫజిల్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ..మండలంలోని రూ.2లక్షల్లోపు రుణమాఫీ కానివారు 108 మంది రైతుల ఉన్నారని, మంగళవారం నుంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉధృతంగా మానేరువాగు ప్రవాహం

- నీటమునిగిన గంభీరావుపేట – లింగన్నపేట రోడ్డు
- నిలిచిన రాకపోకలు

గంభీరావుపేట: మండలంలోని నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు ఉప్పొంగుతోంది. పరివాహక మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా గంభీరావుపేట, లింగన్నపేటల మధ్య రోడ్డు నీటమునిగి రాకపోకలు నిలిచిపోయాయి. లింగన్నపేట, ముచ్చర్ల, మల్లారెడ్డిపేట, కొత్తపల్లి, కోళ్లమద్ది, శ్రీగాథ గ్రామాల నుంచి గంభీరావుపేటకు రాకపోకలు నిలిచిపోయాయి. మూడు కిలోమీటర్ల దూరం కాస్త 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

రెండోరోజు నిలిచిన రాకపోకలు

బోయినపల్లి: ప్రజలకు వాన కష్టాలు తప్పడం లేదు. గంజివాగు కల్వర్టు పరిసరాల్లో నిర్మించిన తాత్కాలిక రోడ్డు ఆదివారం వరదలకు కొట్టుకుపోగా రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. రెండోరోజు సోమవారం సైతం కల్వర్టు వద్ద వరద ఉధృతి తీవ్రంగానే ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులు అదనంగా 5 కి లోమీటర్ల మేర రామన్నపేట, అయ్యోరుపల్లి గ్రా మీదుగా వేములవాడకు వెళ్తున్నారు. బోయినపల్లి కల్వర్టుపై నుంచి సైతం వరదనీరు పారుతోంది.

మత్తడి దూకిన విలాసాగర్ చెరువు



గంభీరావుపేట-లింగన్నపేట రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న మానేరు వాగు

రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని విలాసాగర్ పెద్ద చెరువు నిండి సోమవారం మత్తడి దుంకుతోంది. జిల్లాలో రెండో అతి పెద్ద చెరువు కాగా విస్తీర్ణం సుమారు 198 ఎకరాల్లో ఉంది. చెరువు కింద దాదాపు 688 ఎకరాల ఆయకట్టు ఉటుంది. వర్షాలు కురవడంతో చెరువులోకి భారీగా వరదనీరు చేరుతోంది. దీనికి తోడు గంజివాగు నీరు బోయినపల్లి కల్వర్టుల నీరు విలాసాగర్ చెరువులోకి చేరుతుంది. చెరువు మత్తడి పోయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

దెబ్బతిన్న కల్వర్టు

భారీ వర్షాలకు వరదనీటి ప్రవాహానికి మండలంలోని విలాసాగర్ నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డులో ఉన్న లో లెవల్ కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. కల్వర్టుపై బండరాళ్లు తేలడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది.

పూడికతీత పనుల్లో వేగం పెంచాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ శివారు సింగసముద్రం నుంచి జక్కుల చెరువు వరకు కొనసాగుతున్న కాలువల పూడికతీత పనుల్లో వేగం పెంచి పూర్తిచేయాలని నీటిపారుదల శాఖ ఏఈ భాస్కర్ అన్నారు. రాచర్లబొప్పాపూర్ వద్ద జరుగుతున్న పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ సంతోష్‌కుమార్, రైతులు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, బాపురెడ్డి తదితరులున్నారు.



బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రహదారిలో స్తంభంపల్లి, ఎన్నంపల్లి సాయి బాబా ఆలయ పరిసరాల్లో వర్షానికి రోడ్డు కోతకు గురైంది. ఎదురుగా వాహనం వచ్చినపుడు రోడ్డు దిగితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికాకారులు మరమ్మతులు చేపట్టాలి.

– అల్లూరి రవీందర్‌రెడ్డి, స్తంభంపల్లి

సంప్రదించాల్సిన అధికారి: విష్ణువర్ధన్, పీఆర్, ఏఈ, బోయినపల్లి, ఫోన్ : 9493884010

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

కమిటీ ఎన్నిక

గంభీరావుపేట: మండలంలోని సముద్ర లింగాపూర్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కన్వీనర్‌గా కరికె బాబు, కో కన్వీనర్‌గా పంతగాని రాంచంద్రం, వడ్డెటి శ్రీనివాస్, గూటం శ్రీనివాస్, తిరుపతి, చంద్రంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.